





నాగార్జున సాగర్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్, వేదికపై ఎంపీ కేశవరావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బీఆర్ఎస్ నాయకుడు అంజయ్యయాదవ్

సాగర్ ప్రజా ఆశీర్వాద సభా వేదికపై ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఎంపీపీ భగవాన్‌నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులు. నాయకులు

# జన సాగరం జయ కేతనం

## సీఎం కేసీఆర్ సాగర్ సభ గ్రాండ్ సక్సెస్

### బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం

### హాలియా పరిసరాలు గులాబీమయం



సీఎం కేసీఆర్ ఆశీర్వాదం తీసుకుంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలిరావడంతో హాలియా జన సంద్రమైంది. తమ అభిమాన నేత, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను చూసేందుకు ఊర్లకు ఊర్లు.. తండాలు స్వచ్ఛందంగా కదిలివచ్చాయి. హాలియా పట్టణం సమీపంలోని అనుములలో మంగళ వారం నిర్వహించిన నాగార్జునసాగర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గం నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు, ప్రజలు ట్రాక్టర్లు, ఆటోల్లో దండులా తరలివచ్చారు. ఎటు చూసినా గులాబీ సైన్యం బారులు దీరి కనిపించింది. హాలియాకు వచ్చే ప్రధాన రహదారులన్నీ వాహనాలతో రద్దీగా మారాయి. బీఆర్ఎస్ తోరణాలు, జెండాలతో గులాబీమయమయ్యాయి. సీఎం కేసీఆర్ ప్రసంగానికి ఈలలు, చప్పట్లతో స్వాగతం పలికారు.

- హాలియా, నవంబర్ 14



ప్రజా ఆశీర్వాద సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే భగత్‌కుమార్



ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన జనం



హెలికాప్టర్‌లో వస్తున్న సీఎం కేసీఆర్‌కు అభివాదం చేస్తూ స్వాగతం పలుకుతున్న జనం





ప్రజా ఆశీర్వాద సభకు ట్రాక్టర్లలో తరలివస్తున్న జనం





ప్రజా ఆశీర్వాద సభా వేదికపై కళాకారుల ధూంధాం